# 2024(2)THCR

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్.

గౌరవనీయ న్యాయమూర్తి సూరేపల్లి నందా

రిట్ పిటిషన్ నంబర్లు 15706, 15840 మరియు 15843/2018

తీర్పు తేదీ: 03.06.2024

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్

వర్సెస్

గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 కింద అప్పిలేట్ అథారిటీ,
మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ & ఇతరులు

**ఉమ్మడి ఉత్తరువు:**

పిటిషనరు తరపు ఆన్ రికార్డ్ న్యాయవాది పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ న్యాయవాదిగా హోదా పొందిన మిస్టర్ జి. విద్యాసాగర్ వాదనలను మరియు ప్రతి వాదుల తరపున న్యాయావాది మిస్టర్ పి.వి. కృష్ణయ్య వాదనలను విన్నాము.

**అభ్యర్ధన:**

**డబ్ల్యు.పి.నంబరు 15706/2018:**

2. **పిటిషనరు కోర్టు ద్వారా ఈ కింది పరిహారాలు అభ్యర్ధించారు:**

"………. ఆదేశం (ఆర్డర్), నిర్దేశం (డైరక్షన్), లేదా ఉత్తరువు (రిట్) అధిక ప్రత్యేకతరంగా సెర్షియోరరీ రిట్ (రికార్డు పంపవలసిందని ఆదేశించే రిట్) సరళిలో లేదా మరేతర తగిన మరియు సముచితమైన రిట్, రికార్డు తెప్పించుకున్న తర్వాత అప్పిలేట్ అథారిటీ గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 కింద [P.G. అప్పీలు కేసు నంబర్లు 9/2018 – 304/2018, తేదీ 16.4.2018లో] మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (C), విద్యానగర్, హైదరాబాద్ వారు వెలువరించిన ఉత్తరువును మరియు P.G. చట్టం, 1972 కింద కంట్రోలింగ్ అథారిటీ వెలువరించిన ఉత్తర్వుతో మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) AIT క్యాంపస్, విద్యానగర్, హైదరాబాద్ P G

కేసు నంబరు 48/42/2014 – E3/ E 2 తేదీ 10.11.2017 బ్యాచ్ కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులను కొట్టి వేయాల్సింది గాను మరియు జారీ........

డబ్ల్యు.పి . నంబరు 15840/2018:

3. పిటిషనరు కోర్టు ద్వారా ఈ కింది పరిహారాలు అభ్యర్ధించారు:

"........ ఆదేశం (ఆర్డర్), నిర్దేశం (డైరెక్షన్), లేదా రిట్ (ఉత్తరువు) అధిక ప్రత్యేకతరంగా సెర్షియోరారీ రిట్ (రికార్డు పంపవలసిందని ఆదేశంచే రిట్) సరళిలో లేదా మరేతర తగిన మరియు సముచితమైన రిట్ రికార్డు తెప్పించుకున్న తర్వత అప్పిలేట్ అధారిటీ గ్యాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 కింద పి.జి. అప్పీలు నంబర్లు 3/2018, 4/2018 మరియు 5/2018, తేదీ 16.4.2018 లో మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సి) శివమ్ రోడ్డు, AIT క్యాంపస్, విద్యానగర్, హైదరాబాద్ వెలువరించిన ఉత్తరువును మరియు పి.జి. చట్టం, 1972 కింద కంట్రోలింగ్ అధారిటీ వెలువరించిన ఉత్తరవుతో సహా మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) ఏటీఐ క్యాంపస్, విద్యానగర్, హైదరాబాద్ పి.జి. కేసు నంబరు 48/39/2014 – E 3/E 2 తేదీ 10.11.2017 బ్యాచ్ కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులను కొట్టి వేయాల్సిందిగా మరియు జారీ ..........

డబ్ల్యు.పి.నంబరు 15843/2018:

4. పిటిషనరు కోర్టు ద్వారా ఈ కింది పరిహారాలు అభ్యర్ధించారు:

".......... ఆదేశం (ఆర్డర్), నిర్ధేశం (డైరెక్షన్), లేదా రిట్ (ఉత్తరువు) అధిక ప్రత్యేక తరంగా సెర్షియోరరీ రిట్ (రికార్డు పంపవలసిందని ఆదేశించే రిట్) సరళిలో లేదా మరేతర తగిన మరియు సముచితమైన రిట్ రికార్డు తెప్పించుకున్న తర్వాత అప్పిలేట్ అధారిటీ గ్యాట్యుటిల చెల్లింపు చట్టం, 1972 కింద PG. అప్పీలు నంబర్లు 6/2018, 7/2018, 8/2018 తేదీ 16.4.2018 లో మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (C) శివమ్ రోడ్డు, AIT క్యాంపస్, విద్యానగర్, హైదరాబాద్ వెలువరించిన ఉత్తరువును మరియు పి.జి. చట్టం, 1972 కింద కంట్రోలింగ్ అధారిటీ వెలువరించిన ఉత్తరవుతో సహా మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)AIT క్యాంపస్, విద్యానగర్, హైదరాబాద్ పి.జి.కేసు నంబరు 48/95/2015 – E 3/E 2 తేదీ 10.11.2017 బ్యాచ్ కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులను కొట్టివేయాల్సిందిగాను మరియు జారీ........"

5. రికార్డు పరిశీలించాను:

ఎ) ఈ కోర్టు రిట్ పిటిషను నంబరు 15706/2018 లోని IA.నంబరు 1/2018 లో 1.5.2018 తేదీన ఈ కింది విధంగా సూచిస్తూ మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది:

" కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్. ఈ కేసులో పిటిషనరు ప్రతివాదులు 2010 మే నెలకు ముందు వివిధ తేదీలలో పదవీ విరమణ వయసుకు చేరుకోవడంతో పిటిషనరు – కార్పొరేషన్ నుండి పదవీ విరమణ చేశారు. తాము 1.1.2007 తేదీ నుండి రూ. 3.50 లక్షలకు బదులు రూ. 10 లక్షల గరిష్ట పరిమితిలో గ్రాట్యుటీకి అర్హులమని అందువలన సదరు గ్రాట్యుటి సొమ్ముకు సంబంధించిన వ్యత్యాసాన్ని చెల్లించాల్సిందిగా ఆదేశించాలంటూ ప్రతివాదులు 2వ ప్రతివాది ముందు దరఖాస్తుల దాఖలు చేశారు.

గ్రాట్యూటీ చెల్లింపు చట్టం, 1972 ప్రకారం 2వ ప్రతివాది – కంట్రోలింగ్ అధారిటీ ECIL ఉద్యోగులకు వర్తించే సీలింగు పరిమితితో సహా ECIL గ్రాట్యుటీ ట్రస్ట్ రూల్సు ద్వారా నిర్వహించ బడుతున్నందున వారు గ్రాట్యుటీకి అర్హులనే ప్రాతి పదికన ప్రతివాదుల క్లెయిమును అనుమతించారు. పిటిషనరు – ఇసిఐఎల్ ఇప్పటికే గ్రాట్యుటీని రూ.3.50 లక్షల గరిష్ట పరిమితితో చెల్లించిందని, భారత ప్రభుత్వ నోటిఫికేషన్ నంబరు యస్.ఓ. 874(4) తేదీ 1.10.1984 నిర్దేశించిన ప్రకారం పది శాతం వడ్డీతో పాటు పెంచిన గ్రాట్యుటీ మిగిలిన మొత్తాలను చెల్లించాలని 2వ ప్రతివాది ఆదేశించారు. దీంతో బాధితుడైన పిటిషనరు డబ్ల్యు.పి.నంబరు 1253/2018 దాఖలు చేయగా ఈ కోర్టు 1వ ప్రతివాదికి అప్పీలు చేసుకోవాలసిందిగా సూచిస్తూ దానిని పరిష్కరించింది. పిటిషనరు – ECIL 1వ ప్రతివాది – అప్పిలేట్ అధికారి ముందు అప్పీలు దాఖలు చేసినట్టుగా పేర్కొనబడినది మరియు 1వ ప్రతివాది 16.4.2018 తేదీ ఆరోపిత ఉత్తర్వు ద్వారా 2వ ప్రతివాది – కంట్రోలింగ్ అధారిటీ ఉత్తర్వును ఖాయపరిచింది. అందువల్లే ప్రస్తుత రిట్ పిటిషను.

పిటిషనరు – ECIL తరపున సీనియర్ న్యాయవాది శ్రీ.పి. విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ గ్రాట్యుటీ (సవరణ) చట్టం, 2010 (చట్టం 1/|2010) ద్వారా పార్లమెంటులో గ్రాట్యుటీ చట్టాన్ని సవరించినప్పటికీ, గ్రాట్యుటీ చట్టం, 1972 లోని సెక్షన్ 4 సబ్ – సెక్షన్ 3లో రూ. 3.5 లక్షల స్థానంలో రూ.10 లక్షల పేర్కొన్నప్పటికీ, కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ OS.No.1217(ఈ )లో సవరణ అమలులోకి వచ్చి తేదీని 24.4.2010 గా నిర్ణయిస్తూ 24.4.2010 తేదీన సూచన ప్రకటన జారీ చేసింది, మరియు రూ. 10 లక్షలు పెరిగిన గ్రాట్యుటీ పరిమితి 24.4.2010 తేదీ నుండి మాత్రమే అమలులోకి వస్తుందని, అయితే, ప్రతివాదులు 24.5.2010 తేదీ నుండి మాత్రమే అమలులోకి వస్తుందని, అయితే, ప్రతివాదులు 24.5.2010 తేదీకి ముందే

పిటిషనరు – ECIL సర్వీసు నుండి పదవీ విరమణ చేసిన వారు ఈ రూ 10 లక్షలు పెరగిన గ్రాట్యుటీ ప్రయోజనం పొందేందుకు అనర్హులని, అందువల్ల ఈ అంశాన్ని అర్థం చేసుకోవడంలో దిగువ అధికారులు ఇరువురూ అప్పుచేశారని పేర్కొన్నారు.

ప్రతివాదులు – ఉద్యోగుల తరపున న్యాయవాది శ్రీ పి.వి.కృష్ణయ్య వాదనలను వినిపిస్తూ 21.4.2009 తేదీన జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో 26.11.2008 నాటి డిపిఇ ఒఎం లో పేర్కొనబడిన వివిధ షరతులను ఖాయపరిచారని, ఇందులో 1.1.2007 లో ఉన్న రూ.3.5 లక్షల గ్రాట్యుటీ సీలింగు రూ. 10 లక్షలు చేశారని మరియు పిటిషనరు – ECIL తే1.1.2007 నుండి గ్రాట్యుటీ సీలింగును అమలు చేయకూడదని, అయితే 24.5.2010 నుండి గ్రాట్యుటీ సీలింగును అమలు చేయకూడదని, అయితే 24.5.2010 నుండి మాత్రమేనని మరియు దానినే మిగతా వాటితోగాక కేవలం విడిగా పరిగణించబడడమనేది (పర్సె) చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఒకసారి గ్రాట్యుటీ చట్టం రూ. 10 లక్షలను సీలింగు పరిమితిగా చేర్చడానికి సవరించబడినప్పుడు, యజమానికి చట్టబద్ధమైన నిబంధనను నిర్ధారించడం తప్ప మరో మార్గం లేదని కూడా వాదించారు.

వాదన ప్రారంభంలోనే 1.1.2007 నుండి పెరిగిన గ్రాట్యుటీ సీలింగు చెల్లింపును బోర్డు సిఫారసు చేయలేదని పిటిషనరు – ECIL వెల్లడించింది. 26.11.2008 నాటి డిపిఇ ఒఎంలో ఉన్నటువంటి మార్గదర్శకాల ప్రకారం 1.1.2007 నుండి రూ. 10 లక్షల వరకు పెరిగిన గ్రాట్యుటీ పరిమితిని చెల్లించాలా, లేదా గ్రాట్యుటీ చట్టానికి సవరణ అమలులోకి వచ్చిన తేదీ అయిన 24.5.2010 తేదీ నుండి చెల్లించాలా అనేది వాదాంశం.

పిటిషనరు – ECIL తే26.11.2008 నాటి డిఇపి ఒఎంకు ధృవీకరించి వుండి వుండాల్సింది అని పేర్కొనడం తప్పించి ప్రతివాదులు – ఉద్యోగులకు గ్రాట్యుటీ పెరిగిన గరిష్ట మొత్తాలు చెల్లించమని పిటిషనరును బలవంతం చేయడానికి ఎటువంటి ఆధారం ఉంచలేదు. ఈ విషయంలో లిఖిత పూర్వక కథనం (కౌంటరు) మరియు తదుపరి విచారణ అవసరం.

ఈ నేపథ్యంలో, ఆక్షేపించబడిన తీర్పును మధ్యంతరంగా నిలుపుదల చేయడమైనది."

బి) **భారత ప్రభుత్వం లోని జాయింట్ సెక్రటరీ యొక్క 9.2.2009 తేదీ ఆఫీసు మెమోరాండం ఈ కింది విధంగా ఉంది:**

"సిపిఎస్‌ఇలలోని బోర్డ్ లెవెల్ ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ యూనియనైజ్డ్ సూపర్ వైజర్ ల దిగువ బోర్డ్ లెవెల్ యొక్క వేతన సవరణకు సంబంధించి 26.11.2008 తేదీ నాటి ఈ డిపార్ట్ మెంటు యొక్క OM ను సూచించాల్సిందిగా కింద సంతకం చేసినవారు ఆజ్ఞాపిస్తున్నారు. సదరు OM.కు చేర్చబడిన అనుబంధం III లోని 1వ పేరా పనితీరు సంబంధిత చెల్లింపు (పి ఆర్ పి) అనేది సిపియస్ ఇయస్/యూనిట్ల లాభాలు మరియు కార్యనిర్వాహకుల పనితీరు నేరుగా కలపబడేలా OM సమకూర్చింది.

2. సిపియస్ ఇ యొక్క OM రేటింగు మరియు వ్యక్తిగత కార్యానిర్వహకుల పనితీరు రేటింగుకు సంబంధించి PRP ఆచరణ కోసం ప్రక్రియ నిదర్శనం 2వ వేతన సవరణ కమిటీ నివేదికలోని 6.2.3(1) (ix) లో ఉదాహరణల ద్వారా ఇవ్వబడింది. కమిటీ నివేదిక డిపార్ట్ మెంటు వెబ్ సైట్ WW.DPE.SIC.in. లో అందుబాటులో ఉంచబడింది.

3. వ్యక్తిగత నిర్వాహకులు మరియు నాన్-యూనియనైజ్డ్ సూపర్ వైజర్ లకు PRP చెల్లింపు కోసం సిపియస్ ఇయస్ ద్వారా పై ప్రక్రియ అనుసరించబడుతుంది."

సి) <u>డబ్ల్యు. పి. నంబరు 15706/2018 లో ఐ.ఎ. నంబరు 1/2018 లో 3 నుండి 298వ ప్రతివాదుల తరపు దాఖలు చేసిన లిఖిత పూర్వక కథనం (కౌంటర్ అఫిడవిట్టు)లోని పేరాలు, ప్రత్యేకించి 38,39,56,60,61 ఈ కింది విధంగా ఉన్నాయి:</u>

"38) మరణించిన ముగ్గురు ఉద్యోగులకు, అనగా

(i) మిస్టర్ కె.మల్లేష్ (సిబ్బందినంబరు 104471):

(ii) శ్రీ కడిమి సుశీల (సిబ్బంది నంబరు 97544): మరియు

(iii) మిస్టర్ ఎమ్. రామిరెడ్డి (సిబ్బంది నంబరు 100307), గ్రాట్యుటీ చెల్లింపు చట్టం సవరణ తేదీ అయిన 24.5.2010 కంటే చాలా ముందుగానే పిటిషనరు యాజమాన్యం పెరిగిన గ్రాట్యుటీని చెల్లించిదని పేర్కొనడం కూడా చాలా ఉపయుక్తమని నేను సవినయంగా నివేదిస్తున్నాను.

39) 1.1.2007 మరియు 23.5.2010 తేదీల మధ్యన ఉద్యోగం నుండి పదవీ విరమణ పొందిన మాది మరియు తెలివిగల యాజమానులైన ఇతర ఉద్యోగుల పట్ల పిటిషనరు యాజమాన్యం విచక్షణ చూపరాదనినేను సవినయంగా నివేదిస్తున్నాను.

56) అంగీకరించిట్లుగానే, గ్రాట్యుటీ చెల్లింపు చట్టం ప్రభుత్వరంగ సంస్థలకు మాత్రమే కాక ప్రైవేటురంగానికి కూడా వర్తిస్తుందని నేను సవినయంగా నివేదిస్తున్నాను. అందువల్ల, గ్రాట్యుటీ చట్టానికి చేసిన సవరణ ప్రభావం ప్రైవేటురంగ సంస్థల ఉద్యోగులకు రూ.3.5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు సీలింగు పరిమితికి సంబంధించి ఉండవచ్చు. కాబట్టి, గ్యారెంటీ చట్టంలోని సెక్షన్ 4 సవరణకు సంబంధించి, ఎటువంటి అనుసంధానం లేదా సంబంధాలు లేవు, 1.1.2007 నాటికి పదవిలో ఉన్న పిటిషనర్లకు మరియు తర్వాత పదవీ విరమణ పొందినవారికి గ్రాట్యుటీ చెల్లింపు కోసం రూ. 3.5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు సిలింగును పెంచడమన్న మాట. మరో మాటలో చెప్పాలంటే, గ్రాట్యుటీ. చట్టం సవరించబబడినప్పటికీ, 1.1.2007 తర్వాత రూ. 35 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం లేదా ECIL లో మాత్రమే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలు 1.1.2007 వ పదవిలో ఉన్నవారు మరియు 1.1.2007 తర్వాత పదవీ విరమణ చేసిన వారు పెంచిన రూ. 10లక్షల సీలింగు పరిమితికి అర్హులు. రెండవ పే రివిజన్ కమిషను. వేతన సవరణ లో భాగంగా ఉన్న రూ. 10లక్షల గ్రాట్యుటీ సిలింగును, సిఫారసు చేసింది మరియు ఇది 26.11.2008 OM ప్రకారం 1.1.2007 నుండి అమలులో వచ్చింది. అందువల్ల, గ్రాట్యుటీ కి సంబంధించి, భారత ప్రభుత్వం ఆమోదించిన రెండవ పే రివిజన్ కమిషను అమలును యాజమాన్యం తిరస్కరించడానికి లేదు, వేతన సవరణ మరియు ప్రయోజనాలకు సంబంధించిన ఇతర సిఫారసులను అమలు పరుస్తున్నప్పుడు, అయినంతమటుకు, గ్రాట్యుటీ మరియు ఇతర ప్రయోజనాలు వేతన సవరణలో భాగమే. అందువల్ల గ్రాట్యుటీ సీలింగుకు సంబంధించి రెండవ వేతన సవరణసంఘం సిపారసులను అమలు చేయడం మినహా యాజమాన్యానికి మరో ప్రత్యామ్నాయమన్నది లేదు.

60) వేతన సవరణ సంఘం నుండి ఎటువంటి సిఫారసులు లేకుండా, గ్రాట్యుటీ చట్టాన్ని సవరించడం రూ. 10 లక్షలకు పెంచిందని అయితే అది సాధారణ ప్రయోజనం కోసం కానీ రెండవ వేతన సవరణ సిఫార్సులకు సంబంధించినది కాదు. కాబట్టి రెండవ వేతన సంఘం సిఫార్సులను 1.1.2007 నుండి అమలు పరచాలి, సాధ్యమైనంత వరకు పైన విధంగా భారత ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత అధికారులు రెండవ వేతన సవరణ సంఘం సిఫార్సులను సంపూర్ణంగా ఆమోదించి అమలు పరిచారు, గ్రాట్యుటీ సవరించిన ప్యాకేజిలో భాగం కూడా. అందువల్ల, ఏ విధంగా చూసినప్పటికీ రెండవ వేతన సవరణ సంఘం సిఫార్సు చేసిన విధంగా గ్రాట్యుటీ సీలింగు పెంపుదలను తిరస్కరించడంలో ECIL యాజమాన్యం యొక్క చర్య తీవ్ర నిరంకుశమైనది, చట్టవిరుద్ధమైనది, వివక్షతో కూడుకుని యున్నది మరియు రాజ్యాంగ విరుద్ధం మరియు ఇది భారత రాజ్యాంగంలోని

అధికరణాలు 14,21 మరియు 300 A లను ఉల్లంఘించేదిగా ఉందని నేను సవినయంగా నివేదిస్తున్నాను.

61) నా ఎరుకలో ఉన్నంతవరకు, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణలన్నీ 1.1.2007 నాటికీ పదవిలో ఉన్న మరియు 1.1.2007 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ పెంపుదలను చెల్లించాలని, గ్రాట్యుటీ చట్టాన్ని సవరించడానికి రెండవ వేతన సంఘం సిఫార్సుల అమలుకు ఎటువంటి సంబంధం లేదు, భారత ప్రభుత్వం సిఫార్సులను సంపూర్తిగా ఆమోదించి అమలు పరచాలని నిర్ణయించింది మరియు ఆమేరకు సంభవనీయ ఉత్తర్వులను జారీ చేసింది. అందువల్ల, గ్రాట్యుటీ చట్ట సవరణ అమలులోకి వచ్చిన తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, సీలింగును రూ. 3.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచిన వారికి మాత్రమే అర్హత ఉందని, 1.1.2007 నుండి 23.5.2010 వరకు పదవీ విరమణ పొందినవారు అర్హులు కారన్న రిట్ పిటిషనర్ల వాదన పూర్తిగా అసంబద్ధమైనది, అపోహతో కూడుకున్నది మరియు సమర్ధనీయం కాదని నేను వినయ పూర్వకంగా నివేదిస్తున్నాను."

c) <u>ప్రస్తుత మూడు రిట్ పిటిషన్లకు మద్దతుగా దాఖలు చేసిన అధిలేఖ ప్రమాణ పత్రం (అఫిడవిట్) లో పిటిషనరు చేసిన దృఢవచనాలు ప్రకారం పిటిషనరు కేసు ఈ కింది విధంగా ఉంది:</u>

ఎ) పిటిషనరు కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ మరియు పిటిషనర్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కార్మికులు గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972 ద్వారా నిర్దేశించబడతారు. గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 నిబంధనల ప్రకారం మరియు ECIL గ్రాట్యుటీ ఫండ్ నిబంధనల ప్రకారం, ఇక్కడ అధికారులుగా పని చేస్తున్న ప్రతివాదులు, పదవీ విరమణ వయస్సుకు చేరుకోగానే అర్హతల ప్రకారం గ్రాట్యుటీని చెల్లించారు.

బి) ప్రతివాదులు 2010 మేకి ముందు వివిధ తేదీలలో చెల్లింపు చట్టం , 1972 ప్రకారం ECIL గ్రాట్యుటీ ఫండ్ రూల్స్ అనుసరించి. గ్రాట్యుటీ చెల్లించబడింది మరియు ప్రతివాదులు ఎటువంటి అభ్యంతరం లేకుండా మొత్తాలను అందుకున్నారు.

సి) తరువాత, పిటిషనర్ కార్పోరేషన్ నుండి 1.1.2007 తేదీన లేదా ఆ తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వేతన శ్రేణి సవరణను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ నిర్ణయించిన విధంగా పొడిగించారు మరియు 1.5.2009 నాటి ప్రొసీడింగు ప్రకారం భారత ప్రభుత్వం ఆమోదించింది

మరియు వేతనాల పెంపుదలను పరిగణలోకి తీసుకుని ఈ ఉద్యోగులందరికి గ్రాట్యుటీ యధోచితంగా చెల్లించబడింది.

డి) అయితే, ప్రస్తుత ప్రతివాదులు 1.1.2007 తేదీన లేదా అంతకు ముందు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించిన గ్రాట్యుటీ వ్యత్యాసాన్ని క్లెయిమ్ చేస్తూ 2014-15 లో దరఖాస్తులు దాఖలు చేశారు.

ఇ) అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మరియు కంట్రోలింగ్ ఆథారిటీ 10.11.2017 నాటి ఉత్తర్వు ద్వారా ప్రస్తుత ప్రతివాదుల క్లెయిమును అనుమతించారు మరియు దీనిని అప్పిలేట్ అధారిటీ ముందు PG అప్పీలు నంబర్లు 9/2018 నుండి 304/2018 ద్వారా సవాలు చేశారు. అప్పిలేట్ అధారిటీ 16.4.2018 నాటి ఉత్తర్వు ద్వారా అప్పీలును తిరస్కరిస్తూ కంట్రోలింగ్ అధారిటీ ఉత్తర్వును ధృవీకరించింది.

ఎఫ్) ఆ తరవాత గ్రాట్యుటీ చెల్లింపు చట్టం (సవరణ) చట్టం, 2010 ద్వారా గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 సవరించబడి గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 లోని 4(3) రూ.3.5 లక్షల స్థానంలో రూ.10 లక్షలకు భర్తీ చేయబడింది, మరియు ఆ ప్రకారం 24.5.2010 నుండి అమలులోకి వచ్చింది, అయితే ప్రతివాదులు 24.5.2010 కంటే ముందు పదవీ విరమణ చేశారు మరియు అందువల్ల సవరించబడిన గ్రాట్యుటీ చెల్లింపునకు అర్హులుకారు.

జి) అయితే, భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థలు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల మంత్రిత్వ శాఖ జారీ చేసిన 26.11.2008 నాటి ఆఫీసు మెమో ప్రకారం సవరించిన వేతన శ్రేణిని (2007), అంగీకరించలేని సంస్థలు 1.1.2007 నాటికి వారి స్థోమతను బట్టి ముందుగా సవరించిన వేతన శ్రేణిలో స్వీకరించిన మూల వేతనం ఇంకా DA పైన పెంచవచ్చు.

హెచ్) దీనికి విరుద్ధంగా, పిటిషనర్ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆఫీసు మెమో తేదీ 26.11.2008 ప్రకారం గ్రాట్యుటీని సవరించకూడదని నిర్ణయించింది మరియు గ్రాట్యుటీ చట్టం, 1972 సవరించబడెంత వరకు గ్రాట్యుటీ సీలింగు పరిమితిని రూ. 3.5 లక్షలుగా కొనసాగించాలని నిర్ణయించింది.

ఐ) ఆ తరవాత, పిటిషనర్ కార్పొరేషన్ 12.11.2010 నాటి సర్క్యులర్ నంబరు 2068/2010-11 జారీ చేస్తు గ్రాట్యుటీని రూ. 3.50 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచడం

కోసం, మరియు 24.5.2010 నుండి అమలయ్యేలా ECIL ఎంప్లాయీస్ గ్రాట్యుటీ ఫండ్ నిబంధనలను సవరించింది.

జె) దీనితో వ్యధితులై ప్రతివాదులు కంట్రోలింగ్ అధారిటీ ముందు అప్పీలు దాఖలు చేశారు, ఆ కారణంగా బాధిత పిటిషనర్ కార్పొరేషన్ WP.No. 7128/2018 దాఖలు చేసింది మరియు ఈ కోర్టు 30.9.2016 తేదీన రిట్ పిటిషన్ ను పరిష్కరిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

కె) డబ్ల్యు.పి. నంబరు 7128/2018 లోని ఉత్తర్వుల పట్ల బాధతో డబ్ల్యు.ఎ. నంబరు 1339/2016 మరియు 1335/2016 దాఖలు చేశారు మరియు ఈ కోర్టు అప్పీళ్లను అనుమతిస్తూ సింగిల్ జడ్జి తీర్పును పక్కన పెట్టి విషయాన్ని తిరిగి కంట్రోలింగ్ అధారిటీకి పంపింది.

ఎల్) దీనితో వేదన చెందిన పిటిషనర్ కార్పొరేషన్ గౌరవనీయ సుప్రీం కోర్టులో అప్పీలుకు ప్రత్యేక అనుమతి పిటిషను (స్పెషల్ లీవ్ పిటిషన్) (యస్ ఎల్ పి) (సి) నంబరు 6939-68940/2017 ను దాఖలు చేయగా 10.3.2017 తేదీన అది కొట్టి వేయబడింది.

ఎమ్) 26.11.2008 నాటిOM పరంగా ప్రతివాదులు రూ.3.50 లక్షలకు పైబడిన గ్రాట్యుటీకి అర్హులని 24.11.2017 నాటి తన ఉత్తర్వును కంట్రోలింగ్ అధారిటీ నిర్ధారించింది. ఈ ఉత్తరువుతో బాధ పడుతూ పిటిషనర్ PG కేసు నంబర్లు 9/2018 – 304/2018 దాఖలు చేశారు మరియు అప్పిలేట్ ఆధారిటీ 16.4.2018 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ కంట్రోలింగ్ అధారిటీ ఉత్తర్వును ధృవీకరించింది. సదరు ఉత్తర్వుల పట్ల బాధతో ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడింది.

7. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది శ్రీ జి. విద్యాసాగర్ ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రస్తావించారు:

i) భారత ప్రభుత్వం, భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ సంస్థల విభాగం, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో బోర్డు స్థాయి మరియు దిగువ బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్లు మరియు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో నాన్ – యునైటెడ్ సూపర్ వైజర్ లు. వేతన శ్రేణులను ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యునైటేడ్ సూపర్ వైజర్ ల గ్రాట్యుటీ సీలింగు రూ. 10 లక్షలు 1.1.2007 నుండి పెంచబడుతుందని 13వ పేరాలో పేర్కొనబడింది. సదరు OM యొక్క 16వ పేరా వారి స్వంత వనరుల నుండి వేతన సవరణ కారణంగా సంబంధిత CPSE అదనపు ఆర్థిక చిక్కులను భరించాల్సి వుంటుంది మరియు బడ్జెటు మద్దతు అందించబడదని వివరించింది. OM యొక్క 17వ

పేరా ఇంకా వివరిస్తూ ప్రతి ఒక్క CPSE డైరెక్టర్ల బోర్డు చెల్లించడానికి వారి స్థోమత ఆధారంగా వేతన సవరణ ప్రతిపాదనను పరిశీలించి, ఆమోదం కోసం పరిపాలనా మంత్రిత్వ శాఖ/విభాగానికి సమర్పించాల్సి వుంటుందని పేర్కొంది. సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖ దాని ఆర్థిక సలహాదారు సమ్మతితో రాష్ట్రపతి ఉత్తరువును జారీ చేస్తారు.

(ii) భారత ప్రభుత్వం 26.11.2008 తేదీ OM మరియు 9.2.2009 తేదీ OM లలో పేర్కొనబడిన ప్రయోజనాలను పునరుద్ఘాటిస్తూ 2.4.2009 తేదీన జారీ చేసిన OM ను మొత్తం ప్యాకేజీ కింద చూడాలి. 26.11.2008 నాటి OM. మరియు 9.2.2009 నాటి OM లలో పేర్కొనబడిన సీలింగు పరిమితులు గరిష్టంగా అనుమతించదగిన పరిమితులు మరియు సంబంధిత CPS ల స్థోమత, చెల్లించే సామర్థ్యాన్ని బట్టి రాష్ట్రపతి ఉత్తరువులలో తక్కువ పరిమితులను సమకూర్చ వచ్చునని కూడా పునరుద్ఘాటించారు. (2.4.2009 నాటి OM. లో 3 మరియు 4వ పేరాలు) పైన పేర్కొనబడిన 26.11.2008 మరియు 9.2.2009 తేదీల OM లు కేవలం ప్రతిపాదనలు మాత్రమేనని వాటిని సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖ జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తరువుగా పరిగణించలేమని స్పష్టీ కరిస్తున్నాయి.

(iii) 26.11.2008 నాటి OM లోని 16 మరియు 17 పేరాలలోని నిబంధనల ప్రకారం రిట్ పిటిషనరు 21.4.2009 తేదీన జరిగిన తమ 226వ బోర్డు మీటింగులో దీనిని పరిశీలించారు. చర్చనీయాంశ పట్టిక (ఎజెండా) బడేటంత వరకు, గ్రాట్యుటీపై సీలింగు పరమితిని రూ.3.5 లక్షలకు ECIL కొనసాగించాలని తీర్మానించారు. సదరు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తీర్మానాన్ని ఆమెదించి అదే విషయాన్ని ఆడ్మినిస్ట్రేటివ్ మినిస్ట్రీ అనగా భారత ప్రభుత్వం, డిపార్ట్ మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీకి తెలియజేశారు. 26.11.2008 నాటి OM యొక్క 17వ పేరాల నిబంధనల ప్రకారం, ECIL బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ యొక్క ప్రతిపాదన వేతన సవరణ శ్రేణుల సవరణ కోసం సమర్ధతాధికారిచే ఆమెదించబడింది మరియు అది 1.5.2009 నాటి లేఖ ద్వారా తెలియజేయబడింది. 1.5.2009 తేదీన డిపార్ట్ మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ప్రెసిడెన్షియల్ డైరెక్టర్ గా జారీ చేసిన లేఖను ECIL అనుసరించింది మరియు గ్రాట్యుటీ చట్టం ప్రకారం చెల్లింపులో సవరణ జరిగే వరకు గ్రాట్యుటీ సీలింగు పరిమితిని రూ.3.5 లక్షలుగానే ఉంచారు.

(iv) పార్లమెంటు గ్రాట్యుటీ చెల్లింపు(సవరణ) చట్టం,2010 ప్రకారం, గ్రాట్యుటీ చెల్లింపు చట్టంలోని సెక్షన్ 4 ను 'మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే ' అన్న పదాలకు బదులుగా పది లక్షల రూపాయలు (రూ. 10 లక్షలు) మాత్రమేనని సవరించారు. 24.05.2010 తేదీని సదరు సవరణ అమలులోకి వచ్చే తేదీగా సూచిస్తూ 24.05.2010 సూచన ప్రకటన చేయబడింది. దీని

ప్రకారం,ECIL 13.08.2010 తేదీన జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 234 వ సమావేశంలో గ్రాట్యుటీ సీలింగ్ పరిమితిని రూ మూడు లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచింది. దీని ప్రకారం ECIL ఎంప్లాయిస్ గ్రాట్యుటీ ఫండ్ నిబంధనలు సవరించబడ్డాయి, మరియు 12.11.2010 తేదీ సర్క్యులర్ ద్వారా తెలియజేయబడింది. ఈ విధంగా, ECIL ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపు సీలింగు పరిమితి రూ. 3.5 లక్షల రూ. 10 లక్షలకు 24.5.2010 తేదీ నుండి అమల్లోకి వచ్చింది.

(v) రిట్ పిటిషన్ లలోని అనధికారిక ప్రతివాదులందరూ 24.5.2010 తేదీ కంటే ముందు ఉద్యోగ విరమణ చేశారు మరియు వారికి గరిష్ట సీలింగ్ పరిమితి రూ.3.5 లక్షలకు లోబడి గ్రాట్యుటీ చెల్లించారు.

(vi) గ్రాట్యుటీ చెల్లింపు చట్టం కింద అధికారి మరియు అప్పిలేట్ అధారిటీ చెల్లింపు చట్టంలోని సెక్షన్ 4(5) ప్రకారం అవార్డుగా ప్రకటించాలన్న అభిప్రాయంతో ముందుకు సాగారు మరియు OM తేదీ 26.11.2008 అనేది రాష్ట్రపతి ఉత్తరువు మరియు గ్రాట్యుటీ సీలింగు పరిమితిని రూ.10 లక్షలకు 1.1.2007 తేదీ నుండి పెంచడానికి ECIL కు తప్పని సరి.

(vii) గౌరవనీయ సుప్రీం కోర్టు సురేష్ చంద్ర సింగ్ వర్సెస్ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (2004(1) యస్ సిసి 592) కేసులో భారత్ ప్రభుత్వం జారీ చేసిన సూచనలు మరియు మార్గదర్శకాలను వివరించింది మరియు రాష్ట్రపతి పేరుతో పరిపాలనా మంత్రిత్వ శాఖ ఉత్తరువులను జారీ చేస్తుందని నిర్ధారించింది, అయితే డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ జారీ చేసిన ఇతర సూచనలు కేవలం సలహా మాత్రమే, వాటిని సంబంధిత ప్రభుత్వ రంగ సంస్థల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తమ విచక్షణతో అంగీకరించనూ వచ్చు లేదా అంగీకరించకనూ పోవచ్చు.

(viii) గౌరవనీయ ఢిల్లీ హైకోర్టు స్టేట్ ఫార్మ్ కార్పొరేషన్ వర్సెస్ పి.యస్. గుప్తా (WP. (C) నంబరు 907/2013) కేసులో ఒకే విధమైన సమస్యను సంబంధించి, మరియు 26.11.2008 నాటి OM యొక్క వివరణ ప్రకారం, విచక్షణాధికారం సంబంధిత CPS లకి ఉంటుంది మరియు డైరెక్టర్ల బోర్డు 26.11.2008 నాటి OM తో 8.2.2009 నాటి OMలో పునరుద్ఘాటించిన ప్రయోజనాలకు సంబంధించి స్థోమతను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ధారించింది. సంబంధిత మంత్రిత్వ శాఖకు ఆమోదం కోసం ప్రతి పాదనలను పంపే ముందు, పెంచిన గ్రాట్యుటీ మంజూరు స్థోమతను డైరెక్టర్ల బోర్డు పరిగణనలోకి తీసుకోలేదని, తదను గుణంగా విషయాన్ని పరిష్కరించిందని గౌరవనీయ కోర్టు ఈ కేసు డైరెక్టర్ల బోర్డుకు తిరిగి పంపింది.

(ix) 26.11.2008 నాటి OM నవాబ్ ఖాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (WP. (M/S) నంబరు 891/2016 బ్యాచ్ తేదీ 13.9.2019 కేసు గౌరవనీయ ఉత్తరాఖండ్ హైకోర్టు ముందు

పరిశీలనకు వచ్చింది. 26.11.2008 నాటిOM ను వివరిస్తూ ఉత్తరాఖండ్ లోని సింగల్ జడ్జి 26.11.2008 నాటి OM ఒక అవార్డు లేదా కాంట్రాక్టు యొక్క నిర్వచనం పరిధిలోకి రాకూడదని తీర్పునిచ్చారు. అయితే ఇతర అన్ని పియస్ యులు సదరు ప్రయోజనాన్ని అందించిన కారణంగా గ్రాట్యుటీ యొక్క పెరిగిన పరిమితి పొడిగించక పోవడంలో ఔచిత్యం లేదని పేర్కొంటూ గ్రాట్యుటీ యొక్క పెరిగిన పరిమితి యొక్క ప్రయోజనాన్ని ఇవ్వడానికి ముందుకు సాగింది, ఇది భారత రాజ్యాంగంలోని 14వ అధికరణాన్ని ఉల్లంఘించడమే.

(x) గౌరవనీయ ఉత్తరాఖండ్ హైకోర్టు సురేష్ చంద్రసింగ్ వర్సెస్ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (2004(1) SCC 592) కేసులోని తీర్పును ప్రస్తావిస్తూ వివిధ కార్పొరేషన్ల ఉద్యోగులను ఒకే విధంగా పరిగణించలేమని, ఎందుకంటే ప్రతి కార్పొరేషన్ దాని విధానాన్ని రూపొందించడానికి ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి మరియు ఇతర కార్పొరేషన్ల ఉద్యోగులతో అప్పీలుదారులను పోల్చి చూసినట్లయితే (విసావిస్) వివక్షత ఉందన్న పరిణామపూర్వక వాదనను కూడా అంగీకరించలేమని నిర్ధారించింది. (తీర్పులోని 7వ పేరా) అందువల్ల, ఇతర కార్పొరేషన్లు రూపొందించిన ప్రణాళికా భారత రాజ్యంగం లోని అధికరణం 14 ఉల్లంఘనేయని వాదించడానికి అది కారణం కాదు. ఇంకా పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ విభాగం జారీ చేసిన OM సలహా స్వభావం మాత్రమేనని, సంబంధిత ప్రభుత్వ రంగ సంస్థలు విధాన పరమైన నిర్ణయాన్ని తీసుకోవడం ద్వారా OM అమలు కోసం కార్పొరేషన్లకు విస్తృత విచక్షణాధికారం ఇవ్వబడుతుందని సురేష్ చంద్ర సింగ్ కేసులో గౌరవనీయ సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది.OM అనేది ఒక పరిపాలనా సంబంధి ఆవేశం అయినందున, కోర్టులు అటువంటి శాసనాత్మక బలంలేని పరిపాలనా పరమైన సూచనలను అమలు పరచేందుకు అధిలేఖ (రిట్) జారీ చేయలేదని కూడా పునరుద్ఘాటించబడింది. ఈ విధంగా పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డైరెక్టరు జారీ చేసిన OM.లకు సంబంధించి గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం నిర్దేశించిన చట్టానికి గౌరవనీయ ఉత్తరాఖండ్ హైకోర్టు తీర్పు విరుద్ధం, ఇవి సలహా స్వభావంతో కూడుకుని వున్నవి మాత్రమే తప్పని సరి కావు. అందువల్ల గౌరవనీయ ఉత్తరాఖండ్ హైకోర్టు తీర్పు ప్రస్తుత కేసు వాస్తవాలకు వర్తించదు.

(xi) పైన పేర్కొనబడిన వాస్తవాల దృష్ట్యా, 26.11.2008 నాటి OM.ను సలహా స్వభావం గలదిగా పరిగణించాలి మరియు దీనికి తప్పనిసరిగా బలవంతం చేయడమంటూ ఉండదు మరియు ఇది గ్రాట్యుటీ చెల్లింపు చట్టంలోని సెక్షన్ 4(5)ను ఆకర్షించదు.

(xii) గ్రాట్యుటీ చెల్లింపు కోసం గరిష్ఠ పరిమితి రూ.3.5 లక్షలుగా నిర్ణయిస్తూ ECIL గ్రాట్యుటీ నిబంధనలను రూపొందించింది. గ్రాట్యుటీ చెల్లింపు చట్టం సెక్షన్ 4A నిబంధన ప్రకారం, కార్పొరేషన్

గ్రాట్యుటీ చెల్లింపు కోసం బాధ్యతగా భీమాను పొందింది మరియు అందువల్ల అది గ్రాట్యుటీ ఫండు విరాళాలు ఇవ్వాల్సి వుంటుంది. కాబట్టి, 13.8.2010 న జరిగిన డైరెక్టర్ల బోర్డు 234వ సమావేశంలో గ్రాట్యుటీ చెల్లింపు నిబంధనలను సవరించింది. ఎల్ ఐసీతో గ్రూప్ గ్రాట్యుటీ క్యాష్ అక్యుములేషన్ పాలసీ కింద టర్మ్ అష్యూరెన్స్ లో సీలింగు పరిమితిని రూ.3.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచింది. అందువల్ల, గ్రాట్యుటీ నిబంధనల సవరణకు ముందు ఏదైనా పెంపుదల, గ్రాట్యుటీ చట్టం, 1972 లోని సెక్షన్ 4(5) ప్రకారం రిట్ పిటిషనర్ ఉద్యోగులకు అనుకూలంగా సంపాదించిన హక్కుగా పరిగణించబడదు. ఈ విధంగా అధికారుల నిర్ణయాల ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చట్టం ప్రకారం 26.11.2008 నాటి OMల ఆదేశక మరియు సూచిక మరియు తద్వారా రూ.3.5 లక్షలకు పైబడిన ఉద్యోగుల క్లెయిమును అనుమతించడమనేది గ్రాట్యుటీ సెక్షన్ 4 నిబంధనలకు విరుద్ధం మరియు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డైరెక్టరు జారీ చేసిన OM తేదీ 26.11.2008 కేవలం సలహా స్వభావం మాత్రమేనని మరియు చట్ట ప్రకారం శాసనాత్మక బలమంటూ ఏదీ ఉండదని గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. అందువల్ల, గ్రాట్యుటీ చెల్లింపు చట్టం కింద అధికారుల ఆదేశాలను పక్కన పెట్టదగినవి మరియు రిట్ పిటిషన్లు అనుమతించదగినవి.

పైన పేర్కొనబడిన అంశాల ఆధారంగా సీనియర్ న్యాయవాదిగా హోదా పొందిన న్యాయవాది రిట్ పిటిషన్ ను అర్థించిన ప్రకారం అనుమతించాల్సిందని వాదించారు.

చర్చ మరియు అభిప్రాయం:

8. 26.11.2008 నాటి OM ను సలహా స్వభావం గలదిగా పరిగణించాలని మరియు దానికి తప్పనిసరి బలవంతమంటూ ఏదీ లేదని మరియు ఇది గ్రాట్యుటీ చట్టంలోని 4,5 సెక్షన్లను ఆకర్షించదని పిటిషనర్ యొక్క నిర్దిష్ట కేసు.

9. ప్రస్తుత కేసులో ఈ కోర్టు ముందు పరిశీలనలో ఉన్న సమస్య ఏమిటంటే, డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ OM తేదీ 26.11.2008 అనేది అన్ని ప్రభుత్వ సంస్థలు అనుసరించాల్సిన తప్పనిసరి కర్తవ్య దేశంతో కూడినదా లేదా దానిని సలహా స్వభావంగా పరిగణించాలా అనేది.

10. గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972, సెక్షన్ 4 సబ్ – సెక్షన్ 5 ఈ కింది విధంగా ఉంది:

"(5) యాజమానితో ఏదైనా అవార్డు లేదా ఒప్పందం లేదా కాంట్రాక్టు కింద మెరుగైన గ్రాట్యుటీ నిబంధనలను పొందే ఉద్యోగి హక్కును ఈ సెక్షన్ లో ఏదీ ప్రభావితం చేయదు."

11. కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) తేదీ 26.11.2008 లోని 13వ పేరా ఈ కింది విధంగా ఉంది:

"గ్రాట్యుటీ:

CPSE ల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ల గ్రాట్యుటీ పరిమితి 1.1.2007 నుండి రూ. 10,00,000/ కు పెంచబడింది."

12. భారతప్రభుత్వం, భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వం సంస్థల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ సంస్థల విభాగం సంయుక్త ద్వారా జారీ చేయబడిన 2.4.2009 నాటి కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) బోర్డుస్థాయి మరియు దిగువ బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ల వేతన సవరణకు సంబంధించి, 26.11.2008 మరియు 9.2.2009 నాటి MO లను సూచిస్తూ 26.11.2008 నాటి OM జారీ తర్వాత, క్లాజ్ 2 సబ్ – క్లాజ్ (ii) సబ్ – క్లాజ్ (vii) మరియు క్లాజ్ 3 వద్ద 26.11.2008 నాటి స్థాపన పత్రం (మెమొరాండం) తేదీ 2.4.2009 ఈ కింది విధంగా గమనించబడింది:

" సబ్జెక్ట్: సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్ (సిపియస్ ఇ)లో బోర్డు స్థాయి మరియు దిగువ బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ ల కోసం 1.1.2007 నుండి వేతన శ్రేణుల సవరణ, దానిపై మంత్రుల కమిటీ నివేదిక.

CPES ల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ ల వేతన సవరణకు సంబంధించి 26.11.2008 మరియు 9.2.2009 తేదీల ఈ డిపార్ట్మెంట్ OMలను సూచించాల్సిందిగా దిగువ సంతకం చేసినవారు ఆదేశించబడ్డారు. 26.11.2008 నాటి OM జారీ తర్వాత, చమురు మరియు విద్యుత్ రంగాల CPSE కార్యనిర్వహకులు లేవదీసిన డిమాండ్ల పరిశీలించడానికి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది.

2. ప్రభుత్వం, మంత్రుల కమిటీ సిఫార్సులను తగిన విధంగా పరిశీలించిన తర్వాత ఇంకా ఈ కింది విధంగా నిర్ణయించింది:

i) ఫిట్ మెంట్ ప్రయోజనం కోసం మూలవేతనంతో 50 శాతం కలిపినందువల్ల ప్రయోజనం: 1.1.2007 నాటి మూలవేతనంతో 50 శాతం DA కలిసినందువల్ల ప్రయోజనం 78.2 శాతం ప్రభావవంతంగా ఉండేలా, ఫిట్ మెంట్ మరియు వేతన నిర్ణయం ప్రయోజనం కోసం సవరించిన వేతన శ్రేణులు (26.11.2008 నాటి డిపిఈ OMలోని పేరా 2(i) ) అనుమతించబడతాయి.

ii) పదవీ విరమణ వయసు ప్రయోజనం: పదవీ విరమణ ప్రయోజనాల కోసం 30 శాతం గరిష్ట పరిమితి మూలవేతనం మాత్రమే కాకుండా, మూలవేతనంతో పాటు డిఏ కూడా కలిపి గణించబడుతుంది. ఏ విధమైన పదవీ విరమణ వయసు ప్రయోజనం "నిర్వచించబడిన సహకార పథకం" ప్రకారం ఉంటుంది తప్ప "నిర్వచించబడిన ప్రయోజన పథకం" కింద కాదు, పదవీ విరమణ వయసు పథకం లేని సిపియస్ ఈలు, అటువంటి పథకాన్ని అభివృద్ధి చేసి వారి పరిపాలనా మంత్రిత్వ శాఖ ఆమోదాన్ని పొందవచ్చు. ఏది ఏమైనా ప్పటికీ, ఈ 30 శాతం గరిష్ట పరిమితి (26.11.2008 తేదీ నాటి ఓ.యం. యొక్క 12వ పేరా అనుబంధం IV(v) ను సూచిస్తుంది) ప్రాతిపదికన మరేతర పదవీ విరామం ప్రయోజనం మంజూరు చేయబడదు."

vii) ఇతర డిమాండ్లు : మంత్రుల కమిటీ సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం 26.11.2008 మరియు 9.2.2009 నాటి ఓ.ఎం లో సిపియస్ ఈల యొక్క ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ ల వేతన శ్రేణుల సవరణకు సంబంధించి ఇతర మార్పు అంటూ ఏమీ చేయాల్సిన అవసరం లేదని నిర్ణయించింది.

3. ప్రభుత్వం కూడా ఈ OM. కింద ప్రయోజనాలను పొందాలని నిర్ణయించింది. వేతన సవరణ ప్యాకేజీ (మునుపటి OM.ల ద్వారా తెలియజేయబడిన) పైన పేర్కొనబడిన మార్పులతో పాటు అన్ని సిపియస్ ఈ లకు వర్తిస్తాయి."

13. 2.4.2009 నాటి పైన పేర్కొనబడిన కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) కేవలమైన పరిశీలన, ప్రత్యేకించి క్లాజు 2 మరియు క్లాజు 3 లోని సబ్ – క్లాజు(vii) మంత్రుల కమిటీ సిఫార్సులను తగిన పరిశీలన తర్వాత కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ ల వేతన శ్రేణుల సవరణకు సంబంధించి డిపి ఈ జారీ చేసిన OMలో మరేతర మార్పులు చేయాల్సిన అవసరం లేదని మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులను తగిన పరిశీలన తర్వాత ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టీకరిస్తుంది మరియు ఈ OM కింద ఉన్నటువంటి ప్రయోజనాలను 26.11.2008 మరియు 9.2.2009 నాటి OMలను మొత్తం ప్యాకేజీగా చూడాలని సూచించినట్లుగా మునుపటి నిర్ణయాలతో కలిపి చదవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పైన పేర్కొనబడిన సవరణతో పాటు, మునుపటి OMలు సూచించిన వేతన సవరణ ప్యాకేజీ అన్ని సిపిఎస్ ఈ లకు వర్తిస్తుందని కూడా నిర్ణయించారు.

14. పైన సూచించిన మరియు ఉదహరించిన 26.11.2008 నాటి కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) భారత ప్రభుత్వం యొక్క 8.12.2006 నాటి కార్యాలయ స్థాపన పత్రానికి (ఆఫీస్ మెమొరాండం) అనుగుణంగా జారీ చేయబడింది మరియు దానిని కేవలమైన పరిశీలన సవరించడం మరియు సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ ల ఇతర వేతనాలు ఏర్పాటు చేయబడ్డాయి మరియ 30.11.2006 తేదీన ఒక తీర్మానం కూడా ఆమోదించబడింది మరియు సదరు తీర్మాలోని క్లాజు 2.2.3 లో పేర్కొనబడిన CPSE ల ఉద్యోగుల వర్గాలకు కమిటీ సమగ్ర వేతన ప్యాకేజీని రూపొందిస్తుందని సూచిస్తుంది. ఇది i) బోర్డు స్థాయి అధికారులు, ii) దిగువ బోర్డు స్థాయి అధికారులు, iii) నాన్ – యూనియనైజ్ డ్ సిబ్బంది మరియు కమిటీ 18 నెలల అవధిలో ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది మరియు ఇది ప్రధాన కార్యాలయాన్ని ఢిల్లీలో కలిగివుంటుంది మరియు కమిటీ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయం 1.1.2007 నుండి అమలులోకి వస్తుంది మరియు కమిటీకి ప్రభుత్వ సంస్థల విభాగం సేవలను అందిస్తుంది.

15. సదరు సిఫార్సులలోని క్లాజు(k) పదవీ విరామం వయసు ప్రయోజనాలకు సంబంధించినది మరియు 1.12.2006 నాటి గెజిట్ నోటిఫికేషన్ నంబరు 2(10)/06 – డిపిఈ (డబ్ల్యూసి) ద్వారా ఏర్పాటైన కమిటీ ద్వారా సానుకూల సిఫారసు చేసినట్లుగా చాలా స్పష్టంగా సూచిస్తుందని, గ్రాట్యుటీ లేదా పోస్ట్ సూపరాన్యుయేషన్ ప్రయోజనాన్ని చెల్లించే ఉద్దేశంతో, కమిటీ ఎటువంటి గరిష్ట పరిమితి ఉండకూడదని సిఫారసు చేస్తుంది, మరియు ఇంకా పింఛను మరియు వైద్య ప్రయోజనాలను పదవీ విరమణ వయసు (సూపర్ యాన్యుయేషన్) ప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకున్నట్లు గమనించబడింది. CPSE లకు ఎగ్జిక్యూటివ్ ల విధేయత మరియు పొడిగించిన పదవీ కాలాన్ని నిర్ధారించడం ప్రయోజనాల లక్ష్యం. CPSE నుండి పదవీ విరమణ చేసిన మరియు పదవీ విరమణకు ముందు CPSE లో కనీసం 15 సంవత్సరాల సర్వీసును కలిగివున్న ఎగ్జిక్యూటివ్ లకు కూడా ఈ రెండు ప్రయోజనాలను విస్తరింపజేయవచ్చునని కమిటీ సిఫారసు చేసింది.

16. భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థ మంత్రిత్వ శాఖ యొక్క 30.11.2006 నాటి తీర్మానం ప్రకారం, కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 1.1.2007 నుండి అమల్లోకి వస్తుందని రికార్డులో ఉన్న వాస్తవాన్ని ఈ కోర్టు గమనించింది మరియు దానిపై మంత్రుల కమిటీ నివేదికలోని 3వ నిబంధన స్పష్టమైన మరియు తేటతెల్లంగాను విశదీకరించబడిన పదాలలో, ఈ OM. కింద ప్రయోజనాలను OM తేదీ 26.11.2008 మరియు 9.2.2009 ద్వారా తెలియజేసిన మునుపటి నిర్ణయంతో పాటు మొత్తం ప్యాకేజీగా పరిగణించి కలిపి చదవాలని కూడా ప్రభుత్వ

నిర్ణయించడాన్ని సూచిస్తుంది. పైన పేర్కొనబడిన మార్పుతోపాటు మునుపటి OM.లు తెలియజేసి వేతన సవరణ ప్యాకేజీ అన్ని CPSE లకు వర్తిస్తుందని కూడా నిర్ణయించారు.

17. భారత ప్రభుత్వం, డిపార్ట్ మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ యొక్క 1.5.2009 నాటి ముఖ్య (ప్రమాణ) పత్రం యొక్క కేవలమైన పరిశీలన, నంబరు 5/4 (2)/ 2009 – పి యస్ యు/71 ప్రకారం, ఎలాక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ECIL, హైదరాబాద్ కు పంపబడింది, అనగా ప్రస్తుత ప్రతివాదులు 3నుండి 298 వరకు దాఖలు చేసిన పిటిషనరు కు ఉద్దేశించిన ఐడిఎ వేతన శ్రేణులపై 1.1.2007 నుండి నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ లతో సహా బోర్డు స్థాయి పోస్టులు మరియు దిగువ బోర్డు స్థాయి పోస్టులకు వేతన శ్రేణులు మరియు వేతన శ్రేణుల సవరణ ప్రతిపాదనలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ఈ కింది షరతులకు లోబడి ఇసి ఐఎల్ లోని నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ లతో సహా బోర్డు స్థాయి మరియు దిగువ బోర్డు స్థాయి పోస్టులకు వేతన శ్రేణుల ప్రతిపాదనను సమర్ధాధికారి ఆమోదించినట్లుగా సూచిస్తుంది:

i) ECIL లోని బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్ లు మరియు దిగువ బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ల 26.11.2008 మరియు 2.4.2009 నాటి జి.ఎం. లో ఉన్న మార్గదర్శకాలకు కచ్చితంగా అనుగుణంగా ఉండాలి మరియు సవరించిన వేతన ప్రమాణాలు 1.1.2007 నుండి అమల్లోకి వస్తాయి.

18. కేంద్ర ప్రభుత్వం యొక్క 9.2.2009 నాటి కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) కూడా 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం ప్రకారం వ్యక్తిగత ఎగ్జిక్యూటివ్ మరియు నాన్ – యూనియనైఫ డ్ సూపర్ వైజర్ల కొసం 1.1.2007 నుండి PRP (పనితీరు సంబంధిత వేతనం) చెల్లింపు కోసం CPSE అనుసరించాల్సిన నిర్ధిష్ట సూచనలను సూచిస్తుంది.

19. గ్రాట్యుటీ అనేది ఉద్యోగి పదవీ విరమణ తరువాత లేదా అతని వారసులు పదవీ విరమణ తరువాత అతని మరణానంతరం లేదా చట్టంలోని సెక్షన్ 4లో పేర్కొనబడిన ఏదైనా అత్యవసర సంఘటన తర్వాత పొందే హక్కు మరియు అది ఒక ఉద్యోగి చేసిన అవసరమైన సర్వీసు కోసం అని ఈ కోర్టు అభిప్రాయపడింది. ఆర్.కె. కపూర్ వర్సెస్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ స్పెక్షన్ (పెయింటింగ్ అండ్ పుబ్లికేషన్) ఇన్ కంట్యాక్స్ అండ్ అనదర్ (1995(1) యుపిఎస్ బిఇసి, పీజీ 89) కేసులో సర్వోన్నత న్యాయస్థానం నిర్ధారించినట్టుగా అది ఉద్యోగి హక్కు తప్ప బహుమానం కాదు.

20.  26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలో శాసనాత్మక బలం అంటూ ఏదైనా ఉందా మరియు చట్టం లోని సెక్షన్ 4 సబ్ – సెక్షన్(5) కింద అనుమతించిన అవార్డు, అగ్రిమెంటు లేదా కాంట్రాక్టు నిర్వచనం పరిధిలోకి వస్తుందా అన్న విషయం రిట్ పిటిషన్ల బ్యాచ్ లో, రిట్ పిటిషన్ (ఎం/ఎస్) నంబరు 891/2016 లో 'నవాబ్ ఖాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ అండ్ బ్యాచ్' ఉత్తరాఖండ్ హైకోర్టు (నైనితాల్ ధర్మాసనం) ముందు పరిశీలనకు వచ్చింది, సదరు తీర్పులోని 33,35,36,37,38,39,40,41,43 పేరాలు ఈ కింద ఉదాహరించబడ్డాయి:

"33. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం ఖచ్చితంగా చట్టం లోని సెక్షన్ 4లోని సబ్ – సెక్షన్(5)ను దృష్టిలో ఉంచుకుని చూడాలి. ఆఫీస్ మెమొరాండం యొక్క క్రమం మరియు ధోరణి కూడా ఇది కేవలం స్వభావరీత్యా సలహా కాదు, 26.11.2008 నాటిఆఫీస్ మెమొరాండం లోని 17వ పేరా ప్రకారం, వేతన శ్రేణులను గనక పరిశీలించినట్లయితే వాటిని రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా అమలు చేయాల్సి వుంటుంది. మారు మాటతో చెప్పాలంటే, ఉద్యోగుల వేతన శ్రేణులకు సంబంధించినంత వరకు 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం అమలు మాత్రమే రాష్ట్రపతి ఉత్తరువుపై ఆధారపడి ఉంటుంది. గ్రాట్యుటీ చెల్లింపునకు సంబంధించినంత వరకు ఆ విధమైన సవరణ క్లాజు (రైడర్) లేదు. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలోని 13వ పేరా గ్రాట్యుటీ గురించి వివరించేటప్పుడు, ఇది పిఎస్ ఈల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్ డ్ సూపర్ వైజర్ ల గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని రూ.3,50,000/ నుండి రూ.10,00,000/ కి పెంచాలని మరియు ఇది 1.1.2007 నుండి అమల్లోకి వస్తుందని మాత్రమే సూచిస్తోంది. ఎక్కువ కాదు తక్కువ కాదు.

35.  1.1.2007 నుండి 24.3.2010 మధ్య పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ పెంపును తిరస్కరించడానికి పియస్ ఈ పేర్కొన్న ఏఏకైక కారణం నిధుల కొరత మరియు పియస్ ఈ యొక్క ఆర్థికారోగ్యం ఒక కారణం. అదే విధంగా, దాని ఉద్యోగులకు పెంచినటు వంటి వేతన శ్రేణిని తిరస్కరించడానికి ఆర్థికారోగ్యం ఒక కారణమైనప్పటికీ ఆ విధంగా జరగలేదు మరియు కొత్త వేతన శ్రేణులు అమలు పరచబడ్డాయి. అందువల్ల, పియస్ ఈ దాని ఆర్థిక పరిస్థితిని వెల్లడించిన కారణంగా దాని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెరిగిన గ్రాట్యుటీని నిరాకరించడానికి పియస్ ఈకి సరైన కారణాలు లేవు, ఏ సందర్భంలోనూ అవి వివరించబడలేదు.

36.  కాబట్టి వాదన కోసం కూడా 26.11.2008 నాటి కార్యాలయ స్థాపన పత్రం (ఆఫీస్ మెమొరాండం) కేవలం సలహా స్వభావం మాత్రమేనని మరియు తప్పనిసరి బలవంతమంటూ ఏదీ లేదని భావించినప్పటికీ, యజమాని శ్రీ వికాస్ ఆనంద్ తరపు న్యాయవాది సమర్పించిన విధంగా

పిటిషనర్లకు విరుద్ధమైన వాదన కావచ్చు, అయితే కేసు వాస్తవ పరిస్థితుల్లో మరియు కోర్టు ముందున్న ప్రబల సాక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, అటువంటి ఈ పియస్ ఈ 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలో ఉన్న అన్ని ఇతర సిఫార్సులను ఆమోదించింది, పైన పేర్కొనబడిన ఆఫీస్ మెమొరాండంప్రకారం అన్ని ఇతర పియస్ ఈలు సమస్త ప్రయోజనాలను అందించింది, (పెరిగిన గ్రాట్యుటీ చెల్లింపుతో సహా), ఈ పియస్ ఈకి సంబంధించిన పరిమిత వర్గానికి చెందిన ఉద్యోగులకు ప్రయోజనం నిరాకరించబడింది మరియు అది కూడా 1.1.2007 నుండి 24.5.2010 మధ్య పదవీ విరమణ చేసిన వారికి మాత్రమే, సముచితమైనది లేదా ధర్మబద్ధమైనది కాదు. ఇది భారత రాజ్యాంగం లోని అధికరణం 14ను ఉల్లంఘించమే అవుతుంది. ఏదైతే యజమాని చేశాడో అది సముచితం కాదు. ప్రతివాది ప్రభుత్వ రంగా సంస్థ. ఇది ఒక ఆదర్శ యజమానిగా ఉండాలి మరియు పిటిషనర్ల న్యాయమైన మరియు సహేతుకమైన క్లెయిమును తిరస్కరించి ఉండాల్సింది కాదు.

37. పార్టీల తరపు న్యాయవాది వినిపించిన సుదీర్ఘ వాదనలను విన్న ఈ కోర్టు అప్పిలేట్ ఆథారిటీ వెలువరించిన ఉత్తరువు చట్ట ప్రకారం కొనసాగించదగినది కాదని మరియు పక్కన పెట్టదగినదని అభిప్రాయ పడింది. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలోని అంశాల ప్రకారం పెంచిన గ్రాట్యుటీని ఇవ్వడంలో పిటిషనర్లు బాధ్యతగా వ్యవహరించాలి.

38. గ్రాట్యుటీ చెల్లింపు అనేది గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 ప్రకారం ఇవ్వబడుతుంది. సెక్షన్ 4లోని సబ్ – సెక్షన్(3) కింద నిర్ణయించబడిన గరిష్ట పరిమితిని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాల్సి వుంటుంది మరియు పిటిషనర్లు సముచిత సమయంలోని పదవీ విరమణ వయసుకు చేరుకున్న సమయంలో కూడా గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 ప్రకారం అమల్లో వున్న ప్రకటన గరిష్టంగా రూ.3,50,000/- (అక్షరాలా మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) గ్రాట్యుటీని నిర్దేశించింది. ఈ మొత్తాన్ని ఇప్పటికే పిటిషనర్లకు అందజేయబడింది. చట్టంలోని సెక్షన్ 4 సబ్ – సెక్షన్ (5) ప్రకారం పిటిషనర్లు రూ.10,00,000/- (అక్షరాలా పదిలక్షల రూపాయలు మాత్రమే) క్లెయిము చేస్తున్నారు. రూ.10,00,000/- (పదిలక్షల రూపాయలు మాత్రమే) మొత్తమనునది రూ.3,50,000/- (మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే తీసివేయగా మిగిలిన గ్రాట్యుటీ మొత్తాన్ని ప్రతి ఒక్క పిటిషనరుకు ఇవ్వబడుతుంది.

39. కేసులోని వాస్తవ పరిస్థితులను పరిశీలించిన తర్వాత గ్రాట్యుటీ చెల్లింపు ఆలస్యం అయినప్పుడు, వాస్తవానికి చట్టంలోకి సెక్షన్ 7 సబ్ – సెక్షన్ (3A) కింద భారత ప్రభుత్వంచే నిర్ణయించబడిన వడ్డీతో పాటుగా ఆ మొత్తాన్ని ఇవ్వాల్సివుంటుంది.

40. 1987 అక్టోబర్ 1 వాటి సూచన ప్రకటన ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోపు గ్రాట్యుటీ చెల్లించని పక్షంలో, ఆ మొత్తాన్ని సంవత్సరానికి పది శాతం సాధారణ వడ్డీతో కలిపి చెల్లించాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

41. 1987 అక్టోబర్ 2 నాటి సూచన ప్రకటన ఈ కింది విధంగా ఉంది: –

" సెక్షన్ 7 (3A) కింద సూచన ప్రకటన వడ్డీ రేటు నిర్దేశించబడింది సూచన ప్రకటన నంబరు OS.874(ఈ) తేదీ 1 అక్టోబర్, 1987

గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972(39/1972) లోని సెక్షన్ 7, సబ్ – సెక్షన్ (3A) ద్వారా ఇవ్వబడిన అధికారాలకను ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం దీనితో సంవత్సరానికి పది శాతాన్ని పేర్కొనబడిన వ్యవధిలోపు గ్రాట్యుటీ చెల్లించని సందర్భాల్లో యజమాని తన ఉద్యోగికి ప్రస్తుతానికి చెల్లించవలసిన సాధారణ వడ్డీ రేటుగా నిర్దేశిస్తుంది.

ఈ సూచన ప్రకటన అఫీషియల్ గెజెట్లో ప్రచురించబడిన తేదీ నుండి అమల్లోకి వస్తుంది.

43. పైన పేర్కొనబడిన వాస్తవాల దృష్ట్యా రిట్ పిటిషన్లను పరిష్కరించడమైనది."

రిట్ పిటిషన్ల బ్యాచ్ రిట్ పిటిషన్ (ఎం/ఎస్) నంబరు 891/2016 లో నవాబ్ బ్యాచ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు బ్యాచ్ లో ఉత్తరాఖండ్ హైకోర్టు వెలువరించిన ఈ తీర్పును సెంట్రల్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వర్సెస్ నవాబ్ ఖాన్ దాఖలు చేసిన ఎస్స్ ఎల్ పిలో 25.7.2002 తేదీన సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది.

21. <u>ఏకసభ్య ధర్మసనం 11.1.2019 తేదీన డబ్ల్యు.పి.నంబర్లు 36530-708/2016 మరియు డబ్ల్యు.పి.నంబరు 53708/2013 లో వెలువరించిన ఉత్తర్వును సవాలు చేస్తు దాఖలైన రిట్ అప్పీలు నంబరు 443/2019 లో బెంగుళూరు లోని కర్ణాటక హైకోర్టు ద్విసభ్యధర్మాసనం వెలువరించిన 5.3.2021 తేదీ తీర్పులో ప్రస్తుత కేసుతో పోలిన వివాదాంశంతో వ్యవహరిస్తూ 31,32,33,34,35,36 పేరాలలో ఈ కింది విధంగా నిర్ధారించింది:</u>

"31. అధికరణం 14 ఏకపక్ష చర్యలను అడ్డు కుంటుందని మరియు అధికరణం 14 మరియు 16 ప్రకారం సమానత్వం మరియు వివక్షకు వ్యతిరేకంగా నిరోధించే ప్రాధమిక సూత్రం రెండింటినీ తెలియజేస్తుంది. ప్రతివాదులు బిఇఎం ఎల్ ఉద్యోగులు మరియు అదే విధంగా ఉన్న రక్షణ

మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థల నుండి పదవీ విరమణ వయసుకు చేరుకున్న ఇతర ఉద్యోగుల మధ్య వివక్ష చూపడానికి అనుమతించబడరు. కాబట్టి పెరిగిన గ్రాట్యుటీని ప్రతివాదులు మంజూరు చేయకపోవడం భారత రాజ్యాంగంలోని అధికరణం 14, మరియు 21 లను ఖచ్చితంగా ఉల్లంఘించడమే.

32. పైన పేర్కొనబడిన మహత్తర తీర్పులో, పెన్షన్/గ్రాట్యుటీ అనేది యజమాని ఇష్టానుసారం లేదా ఔదార్యం లేదా అనుగ్రహం లేదా ఎక్స్ గ్రేషియా చెల్లింపు కాదని నిర్ధారించింది. చేసిన ఉద్యోగానికి ఇది చెల్లింపు. వృద్ధాప్యంలో తాము నిస్సహాయంగా మారబోమన్న హామీతో తమ జీవితపు ఉచ్ఛస్థితిలో యజమాని కోసం అవిశ్రాంతంగా శ్రమించి వారికి సామాజిక – ఆర్థిక న్యాయం అందజేసే సాంఘిక సంక్షేమ చర్య ఇది.

33. ఈ కోర్టు పరిశీలనా భిప్రాయంలో, పదవీ విరమణ ప్రయోజనంగా పింఛను అనేది గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం నిర్ధారించినట్లుగా రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేది. పింఛను స్థితిని కారణం (రేజాన్ డెట్రా) వృద్ధాప్యం మూలంగా తనను తాను పోషించు కోలేని నిస్సహాయతతో ఉండడం.

34. ప్రస్తుత కేసులో నిపుణుల సంస్థ సిఫార్సుల ఆధారంగా సవరించిన వేతన శ్రేణితో పాటు సవరించిన గ్రాట్యుటీ మరియు సవరించిన వేతన శ్రేణిని మంజూరు చేయడానికి బి ఎంఎల్ డైరెక్టర్ల బోర్డు తీర్మానించిన ప్రకాయం ఇప్పటికే 1.1.2007 నుండి సవరించిన వేతన శ్రేణిని మంజూరు కాబడ్డాయని అయితే బి ఈ ఎంఎల్ ఉద్యోగులకు సవరించిన గ్రాట్యుటీ మాత్రమే మంజూరు చేయబడలేదు. ఇప్పటికే పేర్కొన్నట్లుగా, అదే రక్షణ మంత్రిత్వ శాఖా పరిధిలోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు సవరించిన గ్రాట్యుటీ ప్రయోజనం మంజూరు చేయబడింది. అందువల్ల, 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం కింద నిర్దేశించబడిన ప్రమాణం నెరవేరినందున, అప్పీలు దారులకు ప్రయోజనాన్ని నిరాకరించే ప్రశ్న తలెత్తదు.

35. ప్రస్తుత కేసులో, బిఇఎంఎల్ ఇప్పటికే ఒక నిపుణుల సంస్థ అయిన పే కమిషన్ సిఫారసుల ఆధారంగా పెంచిన వేతన శ్రేణికి 1.1.2007 నుండి మంజూరు చేసింది మరియు గ్రాట్యుటీ చెల్లింపు చట్టం కింద ఇప్పటికే గరిష్ట పరిమితిని 24-5-2010 నుండి రూ.10 లక్షలకు పెంచింది. 24.5.2010 తేదీ తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ రూ.10 లక్షల వరకు పెరిగిన గ్రాట్యుటీ చెల్లించబడింది మరియు సవరించిన ప్రకారం వేతనాలు కూడా చెల్లించబడ్డాయి.

1.1.2007 నుండి 24.5.2010 వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులయిన పిటిషనర్లు మాత్రమే కేవలం భారత ప్రభుత్వం లాంఛన ప్రాయమైన ఉత్తర్వులను జారీ చేయకపోవడం / రాష్ట్రపతి ఉత్తర్వును వెలువరించక పోవడం వలన వేరు కాబడ్డారు. ఈ కోర్టు పరిశీలనాభిప్రాయంలో, ఒకే స్థాయిలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలలోని, ఇతర ఉద్యోగులతో అప్పీలుదారులను పోల్చి (విసావిస్) వివక్ష చూపకూడదు. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థ ఉద్యోగులకు, మరింత నిర్ధిష్టంగా చెప్పాలంటే హెచ్ ఏఎల్, 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం కింద చేసిన సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని అధిక మూల్యంతో గ్రాట్యుటీని చెల్లించారు. అందువల్ల అప్పిలుదారులు సవరించినా గ్రాట్యుటీతో పాటు సవరించిన వేతన శ్రేణి మంజూరైన ఇతర ఉద్యోగాలతో పాటుగా దగ్గర దగ్గరగా పెరిగిన గ్రాట్యుటీని కూడా చెల్లించడానికి అర్హులు. అంతిమ పాలితంగా, రిట్ అప్పీలు అనుమతించబడింది.

36. సింగల్ జడ్జి రిట్ పిటిషన్లను పరిష్కరించే సందర్భంలోను మరియు విషయాన్ని బిఇఎంఎల్ కు తిరిగి పంపించే సందర్భంలోను, ఒక వేళ ఉద్యోగులు పెంచిన గ్రాట్యుటీకి అనగా రూ. 10 లక్షలకు అర్హులని నిర్ణయించిన పక్షంలో, వారు కూడా అర్హత పొందిన తేదీ నుండి అసలు మొత్తం చెల్లించేటంతవరకు సంవత్సరానికి 10 శాతం చొప్పున వడ్డీకి అర్హులు. అందువల్ల ఈ కోర్టు పరిశీలనాభి ప్రాయంలో అప్పిలుదారులు/ఉద్యోగులు అర్హత పొందిన తేదీ నుండి అసలు మొత్తం చెల్లించబడేంత వరకు 8.5 శాతం వడ్డీతో పాటు పెంచిన గ్రాట్యుటీకి అర్హులు. ఈ కోర్టు వెలువరించిన ఉత్తరువు ధృవీ కరించబడిన ప్రతి అందిన తేదీ నుండి 90 రోజులలోగా అమలు పరచాలి.

పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా రిట్ అప్పీలు అనుమతించబడింది. ఖర్చుల ఉత్తర్వులు లేవు."

22. సదరు రిట్ అప్పీలు నంబరు 443/2019 లో 3వ ప్రతివాది డబ్ల్యు.ఎ.నంబరు 443/2019 లో 5.3.2021 నాటి తుది తీర్పు మరియు ఉత్తర్వును సవాలు కేస్తూ దాఖలు చేసిన యస్ ఎల్ పి నంబరు (యస్) 16004-16005/2021 ను సర్వోన్నత న్యాయస్థానం 15.11.2021 తేదీన కొట్టి వేస్తూ ఈ కింది విధంగా పేర్కొంది:

" గ్రాట్యుటీ చెల్లింపు విషయంపై ఆక్షేపించబడిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి మేము సుముఖంగా లేము, అయితే, గ్రాట్యుటీ చెల్లింపులో తక్కువైన మొత్తం పైన వడ్డీని సంవత్సరానికి 8.5 శాతం చొప్పున చెల్లించాలని సమ్మతితో మేము స్పష్టీకరిస్తున్నాము"

23. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలోని 17వ పేరా ఈ దిగువ ఉదాహరించబడింది:

"17. రాష్ట్రపతి ఉత్తరువుల జారీ, అమలు మరియు భత్యాల చెల్లింపు మొదలైన నాటి అమలుకు ప్రభావవంతమైన తేదీ: ప్రతి సిపిఎస్ ఇకి సంబంధించి రాష్ట్రపతి ఉత్తరువు జారీ చేయడం ద్వారా సవరించిన వేతన శ్రేణిని సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖ/డిపార్ట్ మెంటు విడిగా అమలు చేస్తుంది. సవరించిన వేతన శ్రేణులు 1.1.2007 నుండి అమలు లోకి వస్తాయి. అయితే, సవరించిన శ్రేణుల ఆధారంగా హెచ్ ఆర్ ఏ, అధికారికంగా జీతంగాక అదనంగా పొందే సౌకర్యాలు (పర్క్) మరియు భత్యాల చెల్లింపు రాష్ట్రపతి ఉత్తరువు జారీ చేసిన తేదీ నుండి ఉంటుంది. ప్రతి సిపియస్ ఇ డైరెక్టర్ల బోర్డు చెల్లించడానికి వారి స్థోమత ఆధారంగా వేతన సవరణ ప్రతి పాదనను పరిశీలించవలసి వుంటుంది మరియు దానిని ఆమోదం కోసం పరిపాలనా మంత్రిత్వ శాఖ/డిపార్ట్ మెంటుకు సమర్పించాల్సివుంటుంది. సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖా తన ఆర్థిక సలహా దారుల సమ్మతితో రాష్ట్రపతి ఉత్తరువును జారీ చేస్తుంది. సంబంధిత సిపిఎస్ఇ కు జారీ చేయబడిన రాష్ట్రపతి ఉత్తరువు ప్రతిని పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ విభాగం ఆమోదానికి బదిలీ చేయవచ్చు."

24. <u>చట్టంలోని సెక్షన్ 4లోని సబ్ – సెక్షన్ (5) ఈ కింద ఉదాహరించబడింది:</u>

"యాజమానితో ఏదైనా అవార్డు లేదా ఒప్పందం లేదా ఒప్పందం కింద మెరుగైన గ్రాట్యుటీ నిబంధనలకు పొందే ఉద్యోగి హక్కును ఈ సెక్షన్ లోని ఏదీ ప్రభావితం చేయదు."

25. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం పీఆర్ సీ సిఫార్సులపై ఆధారపడి ఉందని, ఈ విషయంపై వాటాదారులందరితో విస్తృత ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత నిర్ణయానికి మరియు సిఫార్సులకు చేరుకున్నట్లు నమోదు చేయబడినట్లుగా రికార్డు సూచిస్తోంది. కాబట్టి 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం ఒప్పందం నిర్వచనం పరిధిలోకి వస్తుందని ఈ కోర్టు అభిప్రాయపడింది.

26. పైన పేర్కొనబడిన 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం లోని 17వ, సవరించిన వేతన శ్రేణులు ప్రతి సిపిఎస్ఇ సంబంధించి సంబంధిత పరిపాలన మంత్రిత్వ శాఖా/డిపార్ట్ మెంటు ద్వారా విడిగా రాష్ట్రపతి జారీ చేసే ఉత్తరువు ద్వారా అమలు చేయబడతాయని సూచిస్తోందని ఈ కోర్టు అభిప్రాయ పడింది. కానీ 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం లోని 13వ పేరాలో గ్రాట్యుటీ చెల్లింపునకు సంబంధించి అటువంటి నిబంధన లేదా సవరణ క్లాజు (రైడర్) లేదు. అది ఈ కింది విధంగా ఉంది:

<u>గ్రాట్యుటీ:</u>

సిపియస్ఇ ల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ – యూనియనైజ్డ్ సూపర్ వైజర్ల గ్రాట్యుటీ గరిష్ట పరిమితి 1.1.2007 నుండి రూ.10,00,000/– కు పెంచబడుతుంది.

27. పైన సూచించిన మరియు ఉదహరించిన (ప్రమాణ) పత్రాలలో విషయాల పరిశీలన అనగా 8.12.2006 తేదీ ఆఫీస్ మెమొరాండం 30.11.2006 నాటి తీర్మానం, ఆఫీస్ మెమొరాండంతేదీ 2.4.2009 క్లాజు 2 మరియు క్లాజు 3లోని సబ్ – క్లాజు (vii), మరియు నంబరు 5/4 (2) 2009 – పియస్ యు/71 ద్వారా ప్రస్తుత పిటిషనరుకు పంపబడిన భారత ప్రభుత్వ లేఖ తేదీ 1.5.2009 స్పష్టంగా సూచిస్తుంది, 26.11.2008,మరియు 9.2.2009 నాటి ఆఫీస్ మెమొరాండం మొత్తం ప్యాకేజీగా చూడాలి మరియు సదరు OM లు అన్ని సిపియస్ లకు వర్తిస్తుందన్నది భారత్ ప్రభుత్వ నిర్ణయం. కాబట్టి 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంకేవలం సలహా స్వభావం గలదిగా చెప్పలేము.

28. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) ఇంకా అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలు పెరిగిన గ్రాట్యుటీని అందుకున్నాయని కూడా రికార్డులో పేర్కొనబడిన విషయాలను బట్టి తెలుస్తుంది. గ్రాట్యుటీ చట్టం సెక్షన్ 4లోని సబ్ – సెక్షన్ (5) యాజమానితో ఏదైనా అవార్డు లేదా ఒప్పందం కింద మెరుగైన గ్రాట్యుటీ నిబంధనలను పొందే ఉద్యోగి హక్కును రక్షిస్తుంది.

29. 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంలోని 17వ పేరా మరియు 13వ పేరాలను గనక జాగ్రత్తగా పరిశీలించినట్లయితే 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం చట్టంలోని సెక్షన్ 4 సబ్ – సెక్షన్ (5) ప్రకారం ఖచ్చితంగా అర్థం చేసుకోవాలని స్పష్టంగా సూచిస్తుంది.

30. డియస్ నకారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1983(1) యస్ సిసి 304) కేసులో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులో 13 నుండి 15వ పేరాలలో ఈ కింది విధంగా ఉదాహరించబడింది:

"13. అధికరణం 14లొ గుర్తుంచుకోవాలసిన మరో లక్షణం ఏమిటంటే అది ఏ పరిస్థితిలో నైనా ఏక పక్షంగా ఉండటాన్ని అడ్డుకుంటుంది. అందువల్ల, అధికరణం 14 వర్గీకరణ సిద్ధాంతంలో సరిసమానంగా ఉండకూడదు. మేనకా గాంధీ కేసులో తొలిదశలో గుర్తించినట్లుగా, రాజ్యాంగ న్యాయ శాస్త్రం పరిణామం గురించి అధికరణం 14 వర్గీకరణ సిద్ధాంతంతో గుర్తించబడింది, ఎందుకంటే తీసుకున్న అభిప్రాయం ప్రకారం అధికరణం 14 వివక్ష మరియు భేదం చూపే వర్గీకరణ పైన పేర్కొన్న రెండు షరతులు నెరవేర్చే చోట వివక్షకు ఆ స్కారం లేదు. అయితే, ఇ.పి. రాయప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్

టి.ఎన్.లో అధికరణం 14 మరియు 16 రెండింటినీ తెలియజేసే ప్రాధమిక సూత్రం సమానత్వం మరియు వివక్షకు వ్యతిరేకంగా నిరోధం అని తీర్పునిచ్చారు. ఇంకా ఈ కోర్టు ఈ కింది విధంగా పేర్కొంది: (యస్ సిసి. పేజీ 38, పేరా 85)

సానుకూల దృక్కోణం నుండి, సమానత్వం ఏక పక్షానికి విరుద్ధం. నిజానికి సమానత్వం మరియు ఏక పక్షం బద్ధ శత్రువులు; ఒకటి ప్రజాతంత్ర రాజ్యం (రిపబ్లిక్)లో పాలనకు చెందినది అయితే మరొకటి, సంపూర్ణ సామ్రాట్టు యొక్క ఇష్టానుసారం మరియు చామత్కారానికి అనుగుణంగా ఉండేది. ఒక చట్టం ఏక పక్షంగా ఉన్న చోట, అది రాజకీయ తర్కం మరియు సంవిధాన న్యాయం ప్రకారం అసమానంగా ఉంటుందని మరియు అందువల్ల అధికరణం 14వ ఉల్లంఘించమేనని మరియు అది ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించినా ఏదైనా విషయాన్ని ప్రభావితం చేస్తే, అది చట్టం లోని అధికరణం 16ను కూడా ఉల్లంఘిస్తుందని అందులో అంతర్లీనంగా ఉంటుంది. అధికరణం 14 మరియు 16 రాష్ట్ర చర్యలో నిరంకు శత్వాన్ని తొలగించే విధంగా న్యాయ బద్ధత మరియు ప్రయోజనం యొక్క సమానత్వాన్ని నిర్ధారిస్తుంది.

14. జస్టిస్ అయ్యర్ తన అసమాన శైలిలో మేనకా గాంధీ కేసులో యస్ సిఆర్ 728 పేజీలో, (యస్ సిసి పేజీ 342, పేరా 94) అధికరణం 14ను ఈ కింద పేర్కొన్న విధంగా విభజించారు:

ఆ వ్యాసం విస్తృతమైన ప్రక్రియ/ శక్తి మరియు బహుముఖ నాణ్యతను కలిగివుంది, దాని ఆత్మలో సమానత్వం మరియు వివక్షతతో కూడిన ఆదేశాలకు వ్యతిరేకం. సమానత్వం అనేది ఏక పక్షానికి విరుద్ధం మరియు ఎక్స్ కాథేడ్రా ఇప్సి డిక్సిట్ (తనకై తానే చప్పడం) అనేది ప్రజాస్వామ్యా అధికార వాదానికి మిత్రుడు. మేము ప్రస్తుత క్లిచ్ (పుణ్య రుక్తి)ను ఉపయోగించిన పక్షంలో 'ఎగ్జిక్యూటివ్ అపరిమితులు' యొక్క సాహసయోధులు మాత్రమే — నిరంకుశత్వం శాసనం లేదా పరిపాలనా పరమైన విధానంతో శాసనం లేదా పరిపాలనా పరమైన విధానంతో ప్రేమలో పడవచ్చు. ఈ కోర్టు ఇక్కడ గనక లొంగిపోతే అది దయ్యాన్ని వదులు కుంటుంది. అందువల్ల, నేను చట్టపాలనను సూచించే ప్రాధమిక స్వేచ్ఛాలపై పరిమితుల గతిశీలతను నొక్కవక్కానించాను. మీరు ఎంత ఉన్నతంగా ఉన్న, శాసనం మీ కన్నా పైనే ఉంటుంది.

ఈ అభిప్రాయాన్ని ధృవీకరిస్తూ, వివరిస్తూ అజయ్ హాసియా వర్సెస్ ఖలీద్ ముజీబ్ సెహ్రావర్ధి కేసులో రాజ్యంగ ధర్మాసనం, అందువల్ల అధికరణం 14 అడ్డుకోవడమనేది ఏక పక్షమని, ఎందుకంటే నిర్హేతుకంగా ఉండే ఏ చర్య అయినా తప్పనిసరిగా సమానత్వాన్ని తిరస్కరించే విధంగా ఉండాలి అన్న

అంశం ఇప్పుడు బాగా స్థిరపడాలని పేర్కొంది. ఒక చట్టం ఏక పక్షంగా ఉన్నచోట అది రాజకీయ తర్కం ప్రకారం మరియు సవిధానమైన న్యాయం అసమానమైనదని అందులో అంతర్లీనంగా అందువల్ల అధికరణం 14ను ఉల్లంఘించడమే కోర్టు స్పష్టీకరించింది. ఈ అంశంపై పెద్ద సంఖ్యలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించిన తర్వాత, ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మీర్జా కేసులో కోర్టు మునుపటి నిర్ణయాల విశ్లేషణ మరియు పరిశీలనల నుండి వెలువడిన ప్రతి పాదనలను రూపొందించినది. అటువంటి ఒక ప్రతిపాదన బాగా స్థిరపడింది, ఏ సహేతుకమైన ఆధారంగా లేకుండా సమానులు భిన్నంగా వ్యవహరించే చోట అధికరణం 14 ఖచ్చితంగా ఆకర్షించ బడుతుంది.

15. ఈ విధంగా ప్రాథమిక నియమం ఏమిటంటే, అధికరణం 14 వర్గ చట్టాన్ని నిషేదిస్తుంది, అయితే చట్టాల ప్రయోజనం కోసం సహౌతుకమైన వర్గీకరణను అనుమతిస్తుంది, ఈ వర్గీకరణ అనేది ఒక అర్ధవంతమైన భేదంపై స్థాపించబడిన వర్గీకరణ యొక్క జంట పరీక్షలను సంతృప్తి పరచాలి, ఇది వ్యక్తులను లేదా సమూహంలోని విషయాలను సమూహం నుండి వదిలి వేయబడిన వాటి నుండి వేరుపరుస్తుంది మరియు భేదం అనేది విషయంలోని శాసనం ద్వారా సాధించాలని కోరుకునే లక్ష్యానికి హేతు బద్ధమైన అనుబంధాన్ని కలిగి ఉండాలి."

31. పి.జి. చట్టం, 1972 కింద నియంత్రణాధికారి పిటిషనరు ఇంకా ప్రస్తుత ప్రతివాదుల వాదనలను విన్నారని మరియు 3 నుండి 298 వరకు ఉన్న ప్రతివాదుల క్లెయిము 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండంఆధారంగా చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ – సెక్షన్ (5)తో కలిపి చదివినది, మరియు నియంత్రణాధికారి పి.జి. కేసు నంబరు 48/42/2014 – ఇ3/ఇ2 బ్యాచ్ లో 10.11.2017 తేదీన 3 నుండి 298 వరకు ఉన్న ప్రతివాదులకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేశారని ఈ కోర్టు అభిప్రాయ పడింది. సదరు 10.11.2017 తేదీ ఉత్తర్వులను ప్రస్తుత పిటిషనరు అప్పిలేట్ అధారిటీ ముందు సవాలు చేస్తు గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 కింద అప్పీలు దాఖలు చేశారు మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషన్ (సి) శివం రోడ్డు, ఎతి ఐ కాంప్యస్, విద్యానగర్, హైదరాబాద్ లో పి.జి. అప్పీలు కేసు నంబరు 9/2018 – 304/2018 లోను మరియు అప్పిలేట్ అధారిటీ కూడా 16.4.2014 నాటి ఉత్తర్వుల ప్రకారం నియంత్రణాధికారి యొక్క ఉత్తర్వులను ధృవీకరించింది.

32. <u>1.5.2018 తేదీన ఈ కోర్టు మంజూరు చేసిన స్టేను కొనసాగించడంలో ఎటువంటి జౌచిత్యం లేదని ఈ కోర్టు అభిప్రాయపడింది, ఎందుకంటే 1.1.2007 నుండి పెరగిన గ్రాట్యుటీ గరిష్ట పరిమితి</u>

చెల్లింపు సిఫార్సు చేయబడిందని మరియు దిగువన పేర్కొనబడిన పత్రాల జాబితాను ఇది స్పష్టంగా తెలుస్తుందని రికార్డులో ఉంది:

i) భారత ప్రభుత్వం ప్రస్తుత పిటిషనరుకు పంపిన లేఖ నంబరు 5/4(2) 2009 – పియస్ యు 71 తేదీ 1.5.2009 మరియు భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ మరియు ప్రభుత్వ సంస్థల మంత్రిత్వశాఖ, ప్రభుత్వ సంస్థల విభాగం, భారత ప్రభుత్వం జారీ చేసిన 9.2.2009 నాటి ఆఫీస్ మెమొరాండంలోని విషయాల ప్రకారం.

ii) పైన పేర్కొన్న సంయుక్త కార్యదర్శి, భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ సంస్థల విభాగం జారీ చేసిన 2.4.2009 నాటి ఆఫీస్ మెమొరాండం.

iii) పైన పేర్కొన్న మరియు ఉదహరించిన 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం భారత ప్రభుత్వం యొక్క 8.12.2006 నాటి ఆఫీస్ మెమొరాండంకు అనుగుణంగా జారీ చేయబడింది.

iv) ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ECIL, హైదరాబాద్, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కు పంపబడిన భారత ప్రభుత్వం అణుశక్తి ఆఖ యొక్క 1.5.2009 నాటి మెటీరియల్ డాక్యుమెంటు/71 యొక్క కేవలమైన పరిశీలన.

v) 2004(1) యస్ సిసి 592 లో నివేదించబడిన తీర్పును ప్రస్తావిస్తూ పిటిషనరు ఆధారపడిన మరియు వివిధకార్పోరేషన్ ల ఉద్యోగులను ఒకే విధంగా చూడలేమన్న వాదన సెక్షన్ 4 లోని సబ్ – సెక్షన్ (5) ప్రకారం ప్రతికూలంగా ఉంది. ఏదైనా అవార్డు లేదా యాజమానితో ఒప్పందం కింద మెరుగైన గ్రాట్యుటీ సూత్రాలను పొందే ఉద్యోగి హక్కును రక్షించే గ్రాట్యుటీ చట్టం మరియు 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం ప్రకారం ఉద్యోగులకు చెల్లించిన గ్రాట్యుటీ సబ్ – సెక్షన్ కిందికి వస్తుంది.

33. పైన పేర్కొనబడిన మరియు ఉదాహరించబడిన మరియు మళ్లీ ఇక్కడ నమోదు చేయబడిన తీర్పులలోని పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితులను మరియు కోర్టు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం:

(ఎ) "నవాబ్ ఖాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్" లో రిట్ పిటిషన్ (ఎం/ఎస్) నంబరు 891/2016.

(బి) బెంగుళూరు కర్ణాటక హైకోర్టు లోని ద్విసభ్యధర్మాసనం వెలువరించిన డబ్ల్యు.ఎ.నంబరు 443/2013 లో తీర్పు తేదీ 5.3.2021.

(సి) ఎస్ ఎల్ పి నంబర్లు 16004 – 16005/2021 తేదీ 15.11.2021, మరియు

(డి) "డియస్ నకారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా", 1983(1) యస్ సిసి 304.

ఈ కోర్టు పరిశీలభిప్రాయంలో, ఈ తీర్పులో తెలిపిన వాస్తవాల దృష్ట్యా మరియు నిర్ణయం నేపథ్యంలో 3 నుండి 298వ ప్రతివాదులు 26.11.2008 నాటి ఆఫీస్ మెమొరాండం నుండి పెంచిన గ్రాట్యుటీ ప్రయోజనంతో సహా వెలువడిన ప్రయోజనానికి అర్హులని మరియు ప్రస్తుత రిట్ పిటిషన్లకు సంబంధించి ఆక్షేపించబడిన ఉత్తర్వులలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు.

34. తదను గుణంగా, 1.5.2018 తేదీన ఈ కోర్టు మంజూరు చేసిన మధ్యంతర ఉత్తర్వులను యధోచితంగా రద్దు పరుస్తూ డబ్ల్యు.పి.నంబర్లు 15706, 15840 మరియు 15843/2018 కొట్టి వేయడమైనది. అయితే, ఖర్చుల ఉత్తర్వులు లేవు.

ఫలితంగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి వుంటే, వాటిని ముగించడమైనది.

★★★